

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
బుధవారం, 01 మే 2024



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.. ప్రజల ఆస్తులకు రక్షణ



* చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు.. సామాన్యులకు అందుబాటులో ఇసుక
* మత్స్యకారులకు రూ. 20 వేల వేట విరామ భృతి.. జి.ఒ. 217 రద్దు..
* అధికారికంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం
* రాష్ట్ర ప్రజల అవసరాలు తీరుస్తాం... రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం
* వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై కత్తి వేలాడుతోంది
* లూటీ కోసమే రూ. 15 లక్షల కోట్ల అప్పులు చేశారు
* రాష్ట్రాన్ని గాడిన పెట్టుకునే అవకాశం ఎన్నికల రూపంలో వచ్చింది
* విధ్వంస పాలనను సాగనంపి స్వర్ణాంధ్ర సాధనకు మద్దతివ్వండి
* శ్రీ చంద్రబాబు నాయుడు, శ్రీ సిద్ధార్ధ్ నాథ్ సింగ్ లతో కలసి కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసిన శ్రీ పవన్ కళ్యాణ్


శతఘ్ని న్యూస్: 'ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుపై కత్తి వేలాడుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన తెలుగు జాతి రాష్ట్రం పరిస్థితిని చూసి తలదించుకుంటోంది. లూటీ కోసమే రూ. 15 లక్షల కోట్ల అప్పులు చేసి పాలకులు రాష్ట్రాన్ని దివాళా తీయించారు. గత ఐదేళ్లుగా అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమన స్థితిలో పయనిస్తోంది. ఎటు చూసినా అభద్రత, అశాంతి, హత్యలు, ఆత్మహత్యలే కనబడుతున్నాయ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల భారం రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం మీద తలకి రూ. 8 లక్షలు మోపారన్నారు. పది రూపాయిలు ఇచ్చి వంద కొట్టేస్తూ.. పొద్దున్నే పథకం కింద డబ్బులు ఇస్తూ సాయంత్రం సారాయితో కొట్టేశారని తెలిపారు. మంగళవారం ఉండవల్లిలోని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నివాసంలో కూటమి మేనిఫెస్టోని శ్రీ చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విడుదల చేశారు. బీజేపీ జాతీయ కార్యదర్శి శ్రీ సిద్ధార్ధనాథ్ సింగ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తెలుగుదేశం పార్టీకి యువగళంలో, జనసేన పార్టీకి జనవాణిలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, సూచనలు క్రోడీకరించి మేనిఫెస్టో తయారు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల అవసరాలు తీరుస్తూ రేపటి ఆకాంక్షలు సాకారం దిశగా ఉమ్మడి మేనిఫెస్టోని కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తుంది. నిరుద్యోగంలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉంది. రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉంది. 18 ఏళ్ల లోపు బాలికలపై అత్యాచారాల్లో దేశంలోనే రెండో స్థానంలో ఉంది. పోలవరం ప్రాజెక్ట్ ను, నదుల అనుసంధానాన్ని గోదావరిలో ముంచేశారు. ఉపాధి కల్పనా కేంద్రం.. అమరావతిని విధ్వంసం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారి మళ్లించారు. అన్న క్యాంటిన్లు, నిరుద్యోగ భృతి లాంటి వందకు పైగా పథకాలను, తెలుగుదేశం పార్టీ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. పట్టాదారు పాసు పుస్తకాల మీద జగన్ ఫోటో వేయించుకుని లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తుల మీద కన్నేశారు. మాఫియాలతో కలిసి రూ. 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై కోత విధించి 16,800 పదవుల్ని బీసీలకు దూరం చేశారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశారు. 30 వేల మంది ప్రాణాలు తీసి మహిళల పసుపు తాళ్లు అగ్నిలో కలిపేశారు. గృహ నిర్మాణం పేరుతో పేదల్ని అప్పుల పాలు చేశారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను 600 మందిని హత్య చేశారు. వివేకానందరెడ్డి గారి హంతకుల్ని ఇంకా కాపాడుతూనే ఉన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి మళ్లించారు. గ్రామ, పట్టణాభివృద్ధిని దెబ్బతీశారు. ఈ విధ్వంసకర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టుకునే అవకాశం ఎన్నికల రూపంలో మన ముందుకు వచ్చింది. విధ్వంస పాలనను సాగనంపి స్వర్ణాంధ్ర సాధన కోసం కూటమి అభ్యర్ధులను గెలిపించాలి.

* ప్రతి రైతుకీ ఏడాదికి రూ. 20 వేల ఆర్ధిక సాయం

టీడీపీ సూపర్ సిక్స్, జనసేన షణ్ముఖ వ్యూహం కలిపి 12 అంశాలతో అన్ని రంగాల వారి కోసం ఈ మేనిఫెస్టో రూపొందించాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన చేస్తాం. నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్ధికి ఏడాదికి రూ. 15 వేలు, ప్రతి రైతుకీ ఏడాదికి రూ. 20 వేల ఆర్ధిక సాయం అందిస్తాం. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సుగల ప్రతి మహిళకి నెలకి రూ. 1500 ఇస్తాము. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ. 20 వేల ఆర్ధిక సాయం అందజేస్తాం. మత్స్యకారుల జీవితాలను నాశనం చేసే 217 జీవో రద్దు చేస్తాం. బోట్ల మరమ్మతు, ఆధునిక సమాచార వ్యవస్థ కోసం ఆర్ధిక సాయం ఇవ్వాలని మా నిర్ణయం. ఆర్య వైశ్య కార్పోరేషన్ కి ప్రత్యేకంగా నిధుల కేటాయింపు.. చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తాం. కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం. ఆక్వా రంగానికి అవసరం ఉన్న జిల్లాల్లో 5 వేల టన్నుల సామర్ధ్యంతో కూడిన కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు, యూనిట్ రూపాయిన్నరకు విద్యుత్. ట్రాన్స్ ఫార్మర్ల ధర తగ్గింపు, ఏరియేటర్లపై సబ్సిడీ ఇస్తాం. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా సమగ్ర ఇసుక విధానం తీసుకువస్తాం. ఎయిడెడ్ సంస్థల్లో చదువుకొనే విద్యార్ధులకు ఫీజు రీ ఎంబర్స్ మెంటు పునరుద్దరిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం" అన్నారు.







SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 01 మే 2024




# పోలవరం పునరావాస బాధ్యతను అయిదు కోట్ల ఆంధ్రులం తీసుకుందాం




* పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెస్ ను నేను ప్రతిపాదిస్తున్నాను
* వైసీపీ చేసిన మోసాలతో పోలవరం నిషేధిత ప్రాంతమైంది
* పునరావాసానికి నిధులు కేటాయించకుండా జగన్ నాటకం
* 2027 కల్లా ప్రాజెక్టు పూర్తి చేసుకుందాం
* శ్రీ మోదీని వ్యక్తిగతంగా కలిసి పునరావాసానికి సాయం అడుగుతాను
* జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చాడు
* మన సొంత ఆస్తులను బలవంతంగా లాక్కునే కుట్ర
* ఉమ్మడి మ్యానిఫెస్టోకు బీజేపీ పెద్దల ఆశీస్సులు ఉన్నాయి
* పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ఆంధ్రప్రదేశ్ మొత్తాన్ని సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం అనేది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పోలవరం ప్రాజెక్టును నిర్మించడానికి కేంద్రం సుముఖంగానే ఉంది. అయితే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిర్వాసితులైన 1.6 లక్షల మందికి పునరావాసం కల్పించడం అనేది ప్రాజెక్టులో కీలకమైన విషయం. దీనికోసం సుమారు రూ. 33వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అవసరం అవుతుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తగిన మొత్తంలో భరించాలి. వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఒక ఏటీఎంలా వినియోగించుకుంది తప్పితే ... ప్రాజెక్టు పూర్తికి కనీసం చొరవ చూపలేకపోయిందని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ తాగు, సాగు నీరు అందించే అద్భుతమైన పోలవరం ప్రాజెక్టును వేగంగా నిర్మించుకోవాలంటే మొదట ప్రాజెక్టు కోసం తమ భూములు, ఆవాసాలు త్యాగం చేసిన గిరిజనులు, గిరిజనేతరులకు తగిన న్యాయం జరగాలన్నారు. దీని కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించేలా ప్రత్యేక సెస్ ను విధించే ప్రతిపాదనను చేస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని ప్రజలంతా భావి తరాలకు అద్భుతమైన ప్రాజెక్టును అందించేందుకు వారే చొరవ తీసుకొని ప్రతి వస్తువు కొనుగోలులో ఒక పైసా చొప్పున పోలవరం ఆర్ అండ్ ఆర్ సెస్ నిధికి సొమ్ములు అందించాలన్నారు. ఇలా 6 నెలలు సెస్ నిధికి డబ్బు జమ అయితే ప్రాజెక్టును 2027 కల్లా పూర్తిస్థాయిలో నిర్మించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72 శాతం మేర పూర్తయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. మిగిలిన ప్రాజెక్టును పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రివర్స్ టెండరింగ్ అంటూ కొత్త విధానాల పేరు చెప్పి ప్రాజెక్టును అటకెక్కించారు. నిధులు అవసరం అయినప్పుడల్లా చిన్న చిన్న పనులు చేసుకొని బిల్లులు పెట్టుకోవడం కేంద్ర నుంచి నిధులు తెచ్చుకోవడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. అవసరానికి డబ్బు ఇచ్చే కల్పతరువులా, ఏటీఎం యంత్రంలా వైసీపీకి పోలవరం ఉపయోగపడింది తప్పితే మరే రకంగా ప్రయోజనం లేదు. ప్రజలకు సంబంధించిన అతి పెద్ద ప్రాజెక్టును, ఆంధ్రప్రదేశ్ కు తలమానికంగా మారే అద్భుత ప్రాజెక్టు నిర్మాణాన్ని వైసీపీ పూర్తి నిషేధిత ప్రాంతంగా చేసి అక్కడ ఏమీ జరుగుతుందో కూడా బయటకు వారు తెలుసుకోలేని విధంగా చేసింది. పెద్ద పెద్ద కంపెనీలు పేరుతో ప్రాజెక్టు పూర్తవుతుందని భ్రమలు కల్పించి పాలన చేసింది. ప్రాజెక్టు గురించి మంత్రులను అడిగితే వెటకారపు సమాధానాలు, వెకిలి భావాలు పలికించడం తప్ప ప్రాజెక్టు గురించి ఎప్పుడు మాట్లాడింది కూడా లేదు.

*** మన ప్రాజెక్టు నిర్మాణానికి మనమే ముందుకు కదులుదాం**



వైసీపీ పాలనలో మద్యం అమ్మకాల్లో రూ. 41వేల కోట్లు, ఇసుక దోపిడీలో రూ. 45 వేల కోట్లు పక్కదారి పట్టింది. జగన్ ప్రభుత్వ అవినీతిలో వీటిలో ఒకటి మినహాయించినా పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తయ్యేది. వీరి అవినీతి పక్కన పెడితే పోలవరం ఎప్పుడో ప్రజలకు అందుబాటులోకి వచ్చేది. రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుతినడం తప్ప వైసీపీ చేసింది ఏమీ లేదు. కేంద్ర పెద్దలను పోలవరం గురించి అడిగితే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సంక్లిష్టత తెలియజేశారు. ప్రాజెక్టు నిర్మాణం కంటే పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడం ప్రధానమని చెబుతున్నారు. రాష్ట్రాన్ని బంగారం చేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్మించుకోవడం 5 కోట్ల ఆంధ్రుల బాధ్యతగా తీసుకుందాం. ప్రాజెక్టు ముంపులో సర్వం కోల్పోయి ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేసిన గిరిజనులకు అండగా నిలిచే బాధ్యతను మనం తీసుకుందాం. దీని కోసం కూటమి ప్రభుత్వంలో పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ప్రత్యేక సెస్ ను చాలా స్వల్పంగా విధించి నిధుల సమీకరణ చేయడం ఒకటే దీనికి దారి. ప్రజల వద్ద నుంచి పైసా పైసా కూడబెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ముందడుగు వేస్తాం. ఈ సెస్ నిధికి మొదటగా నేనే ముందుకు వస్తున్నాను. నా సొంత డబ్బు రూ. కోటిని మొదటగా పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సెస్ నిధికి జమ చేస్తాను. ప్రజలు కూడా దీనికి సహకరించి పూర్తిగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. పునరావాస ప్యాకేజీ విషయంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్రాన్ని ప్రత్యేకంగా కోరుతాను. శ్రీ మోదీ గారితో నాకు ఉన్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి తగిన సాయం అందించాలని కోరుతాను. ఆరు నెలల్లో సెస్ ద్వారా సేకరించిన సొమ్మును పునరావాసానికి వినియోగించి 2027 కల్లా పోలవరంతో పాటు అనుబంధ ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత తీసుకుందాం.

*** తండ్రి లేని బిడ్డకు .. ఊళ్లు లేని బిడ్డల వ్యధ కనిపించలేదు**

వైసీపీ ప్రభుత్వంలో జలవనరుల శాఖ మంత్రికి నీళ్ల గురించి తెలియదు. పోలవరం ప్రాజెక్టు బతుకు వ్యధలు కనిపించవు. ఏ మనిషి అయినా అడవుల్లోకి ఎందుకు వెళ్లాలి అనుకుంటాడు.? ఈ వ్యవస్థల మీద పాలకుల మీద నమ్మకం కోల్పోయినప్పుడు ఏమీ చేయలేనని నిస్సహాయ స్థితిలో ప్రత్యామ్నాయం కోరుకుంటాడు. ప్రతి సభలోనూ తండ్రిలేని బిడ్డను అని చెప్పుకొనే జగన్ కు ... పోలవరం ప్రాజెక్టు ముంపులో ఊళ్లు లేని బిడ్డలు, రోడ్డున పడ్డ బిడ్డలు కనిపించలేదా..? పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో గిరిజనులు చెట్టుకొకరు, పుట్టకొకరు అయిపోయారు. రూ. 33 వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వడానికి ముందుకు రాని వైసీపీ ప్రభుత్వం ... ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేసేందుకు రూ.1300 కోట్లు , మళ్లీ వాటిని తొలగించేందుకు మరో వెయ్యి కోట్లు ఖర్చు చేసింది. ఈ డబ్బును ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి ఖర్చు చేసినా కొందరికైనా న్యాయం జరిగేది. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ఆదాయంలో జగన్ సంపాదించింది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కంటే చాలా ఎక్కువ. ఆ సంపాదించిన సొమ్మునే ఓట్లు కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తున్నాడు. మనం దీనిపై ఆలోచించాలి.

*** ఈబీసీ రిజర్వేషన్లలో కాపులకు ఎందుకు న్యాయం చేయలేదు?**

రాష్ట్రంలో ఏ ఉద్యమాలు జరిగినా వైసీపీ నాయకులు దానిలో దూరి నాశనం చేస్తారు. కాపు రిజర్వేషన్లు సాధ్యం కాదని చెప్పిన వ్యక్తికి కాపు నాయకులు మద్దతు పలుకుతారు. కాపు రిజర్వేషన్లు అనేది కేంద్రం పరిధిలో ఉందని అది రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కాదని ఇప్పుడు చెబుతున్నారు. అలా అయితే కేంద్రం ఇచ్చిన ఈబీసీ రిజర్వేషన్లలో 10 శాతంలో కనీసం 5 శాతం కూడా కాపులకు ఎందుకు ఇవ్వలేదు. 5 శాతం కాదు కదా.. 0.5 శాతం కూడా కాపులకు ఎందుకు ఇవ్వలేదో వైసీపీ నాయకులను ప్రశ్నించాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చేది. దీనిని జగన్ కావాలనే ఆపేశాడు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కొన్ని సామాజికవర్గాలకు చెందిన భూములకు నీరు అందుతుందనే అక్కసుతో ప్రాజెక్టు మొత్తం ఆపేశాడు అంటే అతడికి కొన్ని వర్గాల మీద ఇంత ద్వేషం ఎందుకో అర్థం కాదు.

*** జగన్ తాత దగ్గర నుంచి పక్కవాళ్ళ ఆస్తులు లాక్కొనే అలవాటు**

జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక దుర్మార్గపు చట్టం. దానిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే కంటే ... జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని పిలవాలి. జగన్ కుటుంబంలో వాళ్ల తాతల దగ్గర నుంచి పక్క వాళ్ల ఆస్తిని లాక్కొనే అలవాటు ఉంది. జగన్ తాత కూడా వెంకట నర్సయ్య అనే వ్యక్తి దగ్గర బైరెటీస్ గనులను అక్రమంగా దోచుకున్నాడు. దోచుకోవడం అనేది జగన్ కుటుంబం డీఎన్ఏలోనే ఉంది. ఇప్పుడు తీసుకొచ్చిన జగన్ గ్రాబింగ్ యాక్ట్ లో మన ఆస్తుల మీద మనకు హక్కు ఉండదు. దున్నని ప్రతి భూమి వాళ్లదే. దున్నే ప్రతి భూమి తాకట్టుపెడతారు. ఉండని ప్రతి ఇల్లు వాళ్లదే. ఉండే ఇల్లను తాకట్టుపెడతారు. మెల్లగా ప్రజల ఆస్తులను కాజేస్తాడు. మన సొంత ఇళ్లు, భూమి మనదే అని అధికారుల వద్ద నిరూపించుకోవాలి. కొన్ని రోజులు ఇంట్లో, భూమిలో లేకపోయినా దానిని ఎవరైనా కబ్జా చేస్తారు. కబ్జా చేశాకా కోర్టుకు వెళ్లడానికి లేదు. జగన్ నియమించిన అధికారుల వద్దకు వెళ్లాలి. వారు ఎవరు మాట వింటారో తెలుసు. ఆస్తులకు సంబంధించి జిరాక్స్ పేపర్లు తప్ప ఒరిజనల్ పేపర్లు ఇవ్వరట. మొత్తానికి ఈ చట్టం, ఈ పాలన ఓ అరాచకం అని చెప్పాలి. మొత్తం విధ్వంసం సృష్టించారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...






*** మేము సంక్షేమ దారులు వెతుకుతాం**

జగన్ మేము అందిస్తామని చెప్పిన సంక్షేమ పథకాలను చూసి... అవి ఆచరణ సాధ్యం కాదని చెబుతున్నాడు. జగన్ చేసిన అవినీతి పనులను నిలువరిస్తే కచ్చితంగా ఆ డబ్బంతా ప్రజలకు చెందుతుంది. మేము అందించే సంక్షేమ పథకాలకు అది వెళ్తుంది. జగన్ దోపిడీకి దారులు వెతికితే... మేము ప్రజలకు మంచి చేయడానికి దారులు వెతుకుతాం. కూటమి తీసుకొచ్చిన మ్యానిఫెస్టోకి బీజేపీ ఆశీర్వాదం ఉంటుంది. జనసేన షణ్ముఖవ్యూహం, తెలుగుదేశం సూపర్ సిక్స్ తో కూడిన ఉమ్మడి మ్యానిఫెస్టోలో అన్ని వర్గాలకు తగిన న్యాయం చేయాలనే బలమైన సంకల్పంతో మ్యానిఫెస్టో రూపొందించాం. ఇప్పటి వరకు దేశంలోనే ఎక్కడ లేని ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల హెల్త్ బీమా తీసుకువస్తున్నాము. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై గూండా యాక్ట్ ప్రయోగిస్తాం. స్థానిక సంస్థల పాలనకు స్వర్ణయుగం తీసుకొస్తాం. వారి నిధులు వారి అకౌంట్లలోనే ప్రత్యక్షంగా జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర బడ్జెట్ లోనూ స్థానిక సంస్థలకు 5 శాతం నిధులు కేటాయిస్తాం. చెత్త పన్ను రద్దు చేస్తాం. రేపు మే డే సందర్భంగా శ్రామికులకు నా శుభాకాంక్షలు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ–శ్రమ్ కార్డును కార్మికులు తీసుకొని తగిన ప్రయోజనాలను పొందాలని కోరుతున్నాను. దీనిలో కార్మికుడికి బతుకు భద్రత ఉంటుంది. ఏదైన వైకల్యం కలిగించే ప్రమాదం జరిగితే రూ. లక్ష, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణం పోతే రూ. 2 లక్షలు కార్మికుడి కుటుంబానికి ఇస్తుంది. దీంతో పాటు కార్మికుల కుటుంబానికి సైకిళ్లు, కుట్టు మిషన్లు కేంద్రం అందిస్తోంది. ఇప్పుడే నేను చెప్పినట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెస్ కు నాతో పాటు ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పుట్టా మహేష్ యాదవ్ కూడా మరో కోటి రూపాయలు ప్రకటించారు. ఇలా ప్రతి ఒక్కరు అనుకుంటే పోలవరం ప్రాజెక్టు నిర్మించి మనమంతా కలిసి రాష్ట్రాన్ని సుందరమయం చేసుకుందాం. వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టి వచ్చే ఎన్నికల్లో పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ చిర్రి బాలరాజు గారికి గాజు గ్లాస్ గుర్తుపై, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా శ్రీ పుట్టా మహేష్ యాదవ్ గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాల్సిందిగా కోరుతున్నాను" అన్నారు.

# ప్రజా రాజధాని అమరావతి పునరుద్ధరణ.. ప్రతి ఒక్కరికీ ఉపాధి




*** ఆర్థిక రాజధానిగా విశాఖ.. హార్టికల్చర్ హబ్ గా రాయలసీమ..**
*** చెత్త పన్ను రద్దు.. విద్యుత్ ఛార్జీల కట్టడి..**
*** ఉచిత ఇసుక పాలసీ**
*** గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం**
*** ప్రతి ఇంటికీ మంచినీరు.. ప్రతి ఎకరాకి సాగునీరు**
*** బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం**
*** సూపర్ సిక్స్ కి తోడుగా షణ్ముఖ వ్యూహం..**
*** రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడమే కూటమి లక్ష్యం**
*** ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు**

శతఘ్ని న్యూస్: 'సూపర్ సిక్స్ కి షణ్ముఖ వ్యూహం తోడయ్యింది. చెత్త చెత్త పన్నులు రద్దు చేస్తాం. ప్రజా రాజధాని పునరుద్ధరిస్తాం. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలదొక్కుకోవాలి. ప్రజల జీవితాల్లో మళ్లీ వెలుగులు రావాలి అన్న ఉద్దేశంతో మూడు పార్టీలు కలిశాం. రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేందుకే కలసి ముందుకు వచ్చామ'ని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. ఉమ్మడి మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "ప్రస్తుతం రాష్ట్రానికి ఎవరూ అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. సంపద సృష్టించే స్థితి లేదు. అప్పు ఇచ్చిన వారు జప్తు చేసే స్థితికి రాష్ట్రాన్ని తెచ్చారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీ, జనసేన కసరత్తు చేసి బీజేపీ సూచనలు తీసుకుని మేనిఫెస్టో సిద్ధం చేశాం.

*** వైసీసీ ఓటమి ఖాయం అయిపోయింది**

వైసీపీ ఓటమి ముందే నిర్ణయం అయిపోయింది. ఎన్నికలకు ముందే జగన్ అస్త్ర సన్యాసం చేశాడు. అప్పుడు చెప్పిన అమ్మ ఒడి.. నాన్న బుడ్డి ఇప్పుడూ చెబుతున్నాడు. మేము పూర్తిగా ప్రజల ఆకాంక్షల మేరకు మేనిఫెస్టో తీసుకువచ్చాం. మా మేనిఫెస్టోకి కేంద్ర సహకారం మెండుగా ఉంటుంది. మేనిఫెస్టోని అమలు చేసే బాధ్యతను జనసేన, టీడీపీ కలసి తీసుకుంటాయి. టీడీపీ సూపర్ సిక్స్ లోని ఆరు ప్రధాన అంశాలు మేనిఫెస్టోలో చేర్చాం. రాష్ట్రంలో యువత నిర్వీర్యం అయిపోయింది. అలాంటి యువతకు తిరిగి ధైర్యం నింపాలి. సూపర్ సిక్స్ లో ప్రధాన అంశంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అంశాలు చేర్చాం. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద రూ.15 వేల రూపాయిలు ఇస్తాం. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న ప్రతి మహిళకి నెలకు రూ. 1500 ఇస్తాం. తద్వారా ఐదేళ్లలో ప్రతి మహిళకు రూ. 90 వేలు ఇస్తాం. రాష్ట్రంలో నిత్యవసరాల ధరలు పెరిగిపోయాయి. గ్యాస్ ధరలు పెరిగాయి. మహిళల వంటింటి అవసరాల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఇది మహిళల పురోభివృద్ధికి తోడ్పడుతుంది. ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం. చదువు మధ్యలో ఆపేసిన ఆడపిల్లలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీ లేని ఎడ్యుకేషన్ లోన్లు ఇప్పిస్తాం. పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, అన్న క్యాంటిన్లు పునరుద్ధరిస్తాం. పేదలకు అండగా ఉంటాం.

*** 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు**

సూపర్ సిక్స్ కి తోడుగా షణ్ముఖ వ్యూహంలోని అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ఇంటింటికి రక్షిత మంచి నీరు కుళాయిల ద్వారా అందచేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ నిర్వహిస్తాం. ఎవరికి ఎలాంటి స్కిల్ ఉందో తెలుసుకుని మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉత్పాదకత పెంచుతాం. అంకుర సంస్థలు, చిన్న, మధ్యతరహా సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా రూ. 10 లక్షల సబ్సిడీ ఇచ్చి రుణ సదుపాయం కల్పిస్తాం.



*** మెగా డీఎస్సీపై మొదటి సంతకం**

ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తాం. ఆర్థికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం. ప్రజా రాజధాని అమరావతిని కొనసాగించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తాం. యువత కోసం స్పష్టమైన మేనిఫెస్టో రూపొందించాం. మెగా డీఎస్సీ ఫైలుపై మొదటి సంతకం పెడతాం. ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుంది. అన్ని ప్రాంతాల్లో ఉద్యోగ కల్పన అవకాశాలు వినియోగించుకుంటాం. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తాం. పరిశ్రమలు తీసుకువస్తాం. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి తీసుకువస్తాం.

*** బీసీ డిక్లరేషన్ అమలు..**


బీసీ డిక్లరేషన్ ద్వారా 50 సంవత్సరాలు నిండిన బీసీలకు నెలకు రూ. 4 వేల ఫించన్ ఇస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం. బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ. లక్షా 50 వేల కోట్లు ఐదేళ్లలో ఖర్చు చేస్తాం. బీసీల అభివృద్ధికి పూర్తి సహకారం ఇచ్చి ఆర్థికంగా వారిని ఉన్నత స్థితి కల్పిస్తాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు అంశాన్ని కేంద్రానికి సిఫార్సు చేస్తాం. తక్కువ జనాభా కలిగి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేని వారికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చి రాజ్యాధికారంలో భాగస్వాముల్ని చేస్తాం. రాష్ట్రంలో 140 బీసీ కులాలు ఉన్నాయి. జనాభా దామాషా ప్రకారం వారికి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి, నిధులు ఇచ్చి, ఆర్థికంగా పైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. బీసీల స్వయం ఉపాధికి ఏటా రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఆధరణ పథకం కింద రూ. 5 వేల కోట్ల ఖర్చు చేసి వృత్తి ఆధారిత వర్గాలకు ఆదాయాన్ని పెంచుతాం. వారసత్వ వృత్తి, పాడి పరిశ్రమలకు భీమా సౌకర్యం కల్పించి ఎక్కువ రుణాలు ఇస్తాం. అత్యాధునిక రవాణా సౌకర్యాలు కల్పించి గొర్రెల పరిశ్రమను అభివృద్ధి చేస్తాం. చేనేతలకు పవర్ లూమ్స్ కి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తాం. నేతన్నలకు రూ. 24 వేల భృతి ఇచ్చి ఆదుకుంటాం.

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 01 మే 2024


*** గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపులో రిజర్వేషన్**

ఆలయాల్లో పని చేస్తున్న నాయి బ్రాహ్మణులకు రూ. 25 వేల గౌరవ వేతనం ఇస్తాం. సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. వడ్డెర్లకు క్వారీల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించి, రాయల్టీలో రాయితీ ఇస్తాం. రజకులకు దోబీ ఘాట్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. 217 జి.ఒ. రద్దు చేస్తాం. బోట్లు మరమ్మతులు చేస్తాం. పోర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత. స్వర్ణకారుల అభివృద్ధికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వంలో అతి క్రూరంగా హత్యకు గురైన బీసీ సోదరుల కేసులు రీ ఓపెన్ చేసి న్యాయం చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. సూపర్ సిక్స్ లో నాలుగు అంశాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇచ్చాం. డ్వాక్రా సంఘాలకు రూ. 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకుంటాం. జగన్ ప్రభుత్వంలో రూ. 10 ఇచ్చి రూ. 1000 దోచేస్తున్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీలు మావి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంపద సృష్టించి దాన్ని ప్రజలకు చేర్చాలనే ఆలోచనతో ఉన్నారు. మేము ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. గతంలో పి3 పాలసర్ ఉంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయి. సంపాదన పెరిగింది. ఇప్పుడు పీ4 ఫార్ములాతో వస్తున్నాం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్. దీన్ని భవిష్యత్తులో అమలు చేస్తాం. ఆర్థికంగా ఎదిగిన వారు కింద ఉన్న వారిని పైకి తెచ్చే బాధ్యత తీసుకోవాలి. ఇలాంటి ఫార్ములాలు అమలు చేస్తే పేదరిక నిర్మూలన అనేది అసాధ్యం కాదు. మిషన్ 2047 గురించి హేళన చేస్తున్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ.

*** ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాం**

వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగస్తులు నష్టపోయారు. వ్యవస్థలు చిన్నాభిన్నం అయిపోయాయి. ఉద్యోగులను భయపెట్టి మరీ అస్తవ్యస్తం చేశారు. ప్రజలంతా నిరాశా నిస్పృహల్లో ఉన్నారు. ఉద్యోగస్తులు నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చారు. పాలసీలు పాలకులు రూపొందించినా దాన్ని అమలు చేయాల్సింది ఉద్యోగస్తులే. అలాంటి ఉద్యోగస్తుల పరిస్థితి దారుణంగా ఉంది. ఎంతో గౌరవంతో కూడిన ఉపాధ్యాయులను సైతం మద్యం షాపుల వద్ద కాపలాకు పెడితే చెప్పుకోలేని పరిస్థితి. హక్కుల కోసం నోరు విప్పలేని పరిస్థితి తెచ్చారు. పీఆర్సీ లేదు. పీఎఫ్ లేదు. సరెండర్ లీవులు లేవు. టి.ఎ.లు లేవు. వారికి ఇవ్వాల్సిన మొత్తంలో బకాయిలు పెట్టి అడిగిన వారిపై కేసులు పెట్టడం, సంఘ నాయకుల్ని అరెస్టులు చేయడం రాష్ట్రంలో ఆనవాయితీ అయిపోయింది. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల ఆత్మవిశ్వాసం, గౌరవం పెంచుతాం. పీఆర్సీ ఇస్తాం. ప్రతి నెలా జీతాలు వచ్చే పరిస్థితి తెస్తాం. ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తాం. సీపీఎస్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. వాలంటీర్లకు రూ. 10 వేల గౌరవ వేతనం ఇస్తాం.

*** కాపుల సంక్షేమానికి రూ. 15 వేల కోట్ల ఖర్చు**

కాపుల సంక్షేమానికి రూ. 15 వేల కోట్లు ఖర్చు చేస్తాం. ఈబీసీ పది శాతం రిజర్వేషన్ కూడా కాపులకు అందుబాటులో ఉంటుంది. దామాషా ప్రకారం కాపులకు ఈబీసీ కోటాలో ప్రాధాన్యత. ఐదేళ్లకోసారి సమీక్షించుకుంటూ ఈబీసీ రిజర్వేషన్ ముందుకు తీసుకువెళ్తాం. కాపు యువతకి నైపుణ్యాభివృద్ధి చేస్తాం. కాపు భవనాల నిర్మాణం చేపడతాం. ఆర్య వైశ్యుల సంక్షేమం కోసం పని చేస్తాం. అగ్ర వర్ణాల్లో ఉండే ఇతర పేదలకు న్యాయం చేస్తాం. ఏప్రిల్ నుంచి రూ. 4 వేల పింఛన్ అమలు చేస్తాం. దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్, పూర్తిగా లేవలేని వారికి రూ. 15 వేలు, కిడ్నీలు, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15 వేలు చొప్పున పింఛన్లు అందచేస్తాం. ఇళ్లు లేని పేదలకు రెండు సెంట్ల స్థలం ఇచ్చి నాణ్యమైన ఇళ్లు కట్టిస్తాం. గతంలో మంజూరైన పట్టాలు రద్దు చేయం. అదే జాగాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం. పేదలకు టిడ్కో ఇళ్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. జిల్లాలవారీగా ఎస్సీ వర్గీకరణ చేపడతాం. 50 ఏళ్లకే పింఛన్ అమలు చేస్తాం. ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయుల నియామకం చేపడతాం. జీవో 3ను రివైజ్ చేస్తాం. సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.



*** మైనారిటీ, క్రిస్టియన్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

మైనారిటీలకు 50 ఏళ్ల కే పింఛన్ ఏర్పాటు చేస్తాం. ఈద్గాలు, ఖబరస్థాన్ లకు స్థలాలు కేటాయిస్తాం. విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మిస్తాం. నూర్ బాషా కార్పోరేషన్ కి ఏటా రూ. 100 కోట్లు ఏర్పాటు చేస్తాం. కార్పోరేషన్ ద్వారా రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. ఇమామ్ లకు స్థాయిని బట్టి రూ. 10 వేలు, రూ. 5 వేల గౌరవ వేతనం అందిస్తాం. మసీదుల నిర్వహణకు ఆర్థిక సాయం. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు రూ. లక్ష ఆర్థిక సాయం. క్రిస్టియన్ సంక్షేమానికీ కట్టుబడి ఉన్నాం. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్. రైతులకు సోలార్ పంపు సెట్లు ఇచ్చి మిగిలిన కరెంటు గ్రిడ్డుకి అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తాం. కేంద్రం ఇచ్చిన రూఫ్ టాప్ సోలార్ ఎనర్జీ పథకాన్ని వినియోగించుకుంటాం. గ్రామ గ్రామాన్ని విద్యుత్ ఉత్పాదక యూనిట్ గా తయారు చేస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తాం. పార్లమెంటు పరిధిలో వెయ్యి ఎకరాలు సేంద్రియ వ్యవసాయానికి కేటాయించి మోడల్ ఫామ్ తయారు చేస్తాం. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తాం. వైసీపీ తీసుకువచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్... ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. 40, 50 ఏళ్లు కష్టపడి ప్రజలు సంపాదించిన ఆస్తులు లాగేసుకునే పరిస్థితి. ప్రతి ఒక్కరు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికే స్థాయికి వచ్చారు. ఈ జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేస్తాం. భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి పులివెందులలో స్వయానా జగన్ సతీమణిని అడిగారు. మా తాత ఇచ్చిన భూమి మీద మీ ఆయన ఫోటో ఎందుకు పెట్టుకున్నారని. ఆంధ్రప్రదేశ్ రాజముద్ర వేయాల్సిన స్థానంలో ఎందుకు మీ ఫోటో వేసుకుంటున్నారు? ఈ ఆస్తి మీరు ఇచ్చారా? ప్రజల్ని నిస్సహాయ స్థితికి నెట్టేసి పోలీసుల్ని అడ్డు పెట్టుకుని అరెస్టులు చేసి దుర్మార్గ పనులు చేశారు. వైసీపీ అరాచకాలు తట్టుకోలేక ప్రజలు రాష్ట్రం వదిలి పారిపోతున్న పరిస్థితి. ఆరుద్ర అనే అమ్మాయి వారణాసికి వెళ్లిపోయింది. ఈ ప్రభుత్వం పోతేనే తిరిగి వస్తాను అని చెబుతున్న పరిస్థితి. శ్రీమతి రంగనాయకమ్మ పొట్టకూటి కోసం ఈ రాష్ట్రం వదిలి వేరే రాష్ట్రానికి పోవడం వైసీపీ అరాచకాలకు పరాకాష్ట.

*** భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక బోర్డు**

సాగునీటి ప్రాజెక్టులు పెద్ద సమస్య ఉంది. కాలువలు తవ్వలేదు. పంట కాలువలు లేవు. రిజర్వాయర్లు కొట్టుకుపోతున్నాయి. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏం చేస్తారో చెప్పలేని పరిస్థితి. కూటమి ప్రభుత్వంలో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం చేస్తాం. డ్రైవర్లుకు రూ. 4 లక్షల సబ్సిడీతో వాహన రుణాలు ఇప్పిస్తాం. ప్రమాద బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. బ్యాడ్జి లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేల ఆర్థిక సాయం అందచేస్తాం. వాహనాలపై గ్రీన్ టాక్స్ తగ్గిస్తాం. అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా పథకం పునరుద్ధరిస్తాం. భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికులకు ప్రత్యేక బోర్డు తెస్తాం. సహజ మరణానికి రూ. 5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు పరిహారం అందచేస్తాం. దేశంలోనే మొదటిసారి ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా. ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ కార్డులు పెడతాం. బీపీ, షుగర్ లాంటి వ్యాధులకు ఉచితంగా జనరిక్ మందులు అందచేస్తాం. విద్యుత్ ఛార్జీలు కట్టడి చేస్తాం. అవినీతి అరికడతాం. చెత్త పన్ను రద్దు చేస్తాం. ఇంటి పన్నుల మీద సమీక్ష చేస్తాం. పెట్రోల్, మద్యం ధరల నియంత్రణ చేపడతాం. విషపూరిత మద్యంపై సమీక్ష చేస్తాం. రాష్ట్రంలో కల్తీ లిక్కర్ లేకుండా చేస్తాం. విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంటు ఇప్పిస్తాం. నేరుగా కాలేజీలకే చెల్లించే ఏర్పాటు చేస్తాం. ఉచిత ఇసుక పాలసీ తీసుకువస్తాం. కేజీ టూ పీజీ సిలబస్ రివ్యూ చేస్తాం. 117 జీవోతో మూతపడిన స్కూళ్లకు ఏం చేయాలో చేస్తాం. విదేశీ విద్య పున: ప్రారంభిస్తాం. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్ కంట్రోల్ చేస్తాం. ఉక్కుపాదంతో అణచివేస్తాం. రాష్ట్రంలో డ్రగ్స్ ఉండడానికి వీల్లేదు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఈ వ్యవహారంపై సమీక్ష చేయని బాధ్యత లేని ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో మంచినీరు దొరకడం లేదు గాని గంజాయి దొరుకుతోంది. గ్రామం, మండల హెడ్ క్వార్టర్స్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ప్రజా రాజధానిని పునరుద్ధరిస్తాం. ప్రజల రాజధానిగా ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ప్రాంతాల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.

*** ఆలయ ట్రస్టు బోర్డుల్లో బ్రాహ్మణులకు చోటు**

దేవాలయాలు, బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. హిందూ దేవాలయాల్లో సత్రాల ఏర్పాటుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు. హిందూ ఆస్తులు కబ్జాకు గురికాకుండా రక్షణ కల్పిస్తాం. వార్షిక ఆదాయం రూ. 50 వేలు మించిన ఆలయాల్లో అర్చకులకు రూ.15 వేల వేతనం. తక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లో అర్చకులకు రూ. 10 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. వైదిక, ఆగమ శాస్త్ర సంబంధాల్లో ఆలయాలే ఫైనల్. ప్రతి ఆలయ ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణులకు చోటు కల్పిస్తాం. తిరుమల తిరుపతి దేవస్థానం సహా. తిరుపతి, ఒంటిమిట్ట లాంటి క్షేత్రాల్లో సంప్రదాయాలు కాపాడుతాం. బ్రాహ్మణులు కర్మలు చేసుకోవడానికి నియోజకవర్గానికి ఒక భవనం కట్టిస్తాం. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. విశాఖకు పూర్వ వైభవం తెస్తాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. రాయలసీమను ఆటోమొబైల్ హబ్ గా మారుస్తాం. పంచాయితీ రాజ్ డిక్లరేషన్ తీసుకువచ్చి స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలు ఇస్తాం. మీడియాకి పూర్వ వైభవం తెస్తాం. జర్నలిస్టులకు ఉచితంగా నివాసాలు కట్టించి ఇస్తాం. న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ కింద రూ. 10 వేలు, జూనియర్ న్యాయవాదులకు ఫండ్ ఏర్పాటు చేస్తాం. లా అండ్ ఆర్డర్ ను కాపాడి సమర్ధవంతమైన పాలన తీసుకువస్తాం అని అన్నారు. రాష్ట్రానికి ఆదాయం పెంచి సంక్షేమ పథకాలు అందచేస్తాం. గతంలో మాదిరి సంస్కరణలు తెచ్చి సంపద పెంచుతాం. అభివృద్ధి మార్గాలు సృష్టించి ఆదాయ మార్గాలు పెంచుతాం. అందుకు మూడు పార్టీలకు ఉన్న బ్రాండ్ వినియోగిస్తాం" అన్నారు. బీజేపీ జాతీయ నాయకులు శ్రీ సిద్ధార్థ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ మేనిఫెస్టోకి బీజేపీ మద్దతు ఉంటుందని తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 01 మే 2024




## జగన్ పాలనలో క్రిస్టియన్ మిషనరీ భూములను కూడా ఆక్రమించారు



* భూ ఆక్రమణ కోసమే ఎయిడెడ్ పాఠశాలలు, మిషనరీ పాఠశాలల మూసివేత కార్యాచరణ చేపట్టరా..?
* విశాఖ నడిబొడ్డున "హిల్ క్రైస్ట్" పరిధిలో 5.5 ఎకరాలలో ఉన్న చర్చిని, మిషనరీ భవనాన్ని, సమాధులను ఎందుకు ధ్వంసం చేశారు..?
* వైసీపీ తప్పుడు నిర్ణయాల కారణంగా అనేక మంది చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు

శతఘ్ని న్యూస్: క్రైస్తవ మతం పేరు చెప్పుకొని క్రిస్టియన్ మిషనరీ భూములనే ఆక్రమించుకున్న ఘనత జగన్ మోహన్ రెడ్డి పాలనలో సొంతం చేసుకున్నారు. సి.బి.ఎం., సి.బి.ఎన్.సి మిషనరీ చైర్మన్ శ్రీ పరిమి ఇమాన్యూయల్ దీపక్ కుమార్ నేతృత్వంలోని సంస్థ ప్రతినిధులు వారి భూములు ఆక్రమణకు గురైన విధానాలను కూలంకుషంగా వివరించారు. న్యాయపరంగా పోరాడుతున్న బాధితులపై దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో హింసించబడుతున్న క్రైస్తవ మతస్థులకు అండగా నిలబడతాం అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకటించిన నేపథ్యంలో సి.బి.ఎం., సి.బి.ఎన్.సి మిషనరీ ప్రతినిధులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మాకు అందజేశారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు తెలిపారు. ముఖ్యంగా విశాఖ నడిబొడ్డున ఉన్న "హిల్ క్రైస్ట్" పరిధిలో ఉన్న 5.5 ఎకరాలలో ఉన్న చర్చిని, మిషనరీ భవనాన్ని, క్రైస్తవ మిషరీల త్యాగాలకు స్మృతి చిహ్నం అయిన సమాధులను ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. కాకినాడ జూబ్లీ కళాశాల పరిధిలో ఉన్న 6 వేల గజాల స్థలంతో పాటు రాజమండ్రి, అవనిగడ్డ తదితర ప్రాంతాల్లో కూడా భూ ఆక్రమణలకు తెర లేపారని వివరించారు. క్రిస్టియన్ మిషనరీ భూములను ఆక్రమించి బాధితులపైనే తమ దాష్టికత్వాన్ని ప్రదర్శిస్తున్న వైసీపీ నేతల దౌర్జన్యాలు తట్టుకోలేక బాధితులు వచ్చి చెప్తున్న గోడును వింటుంటే చాలా భాధగా అనిపించింది. "మా భూములతో పాటు మా ప్రాణాలూ కాపాడండి.." అంటూ బాధితులు ఘోషిస్తున్న తీరు వర్ణనాతీతం. 150 ఏళ్ల నుండి కులమతాలకు అతీతంగా విద్యా, వైద్య, సామాజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేసే సి.బి.ఎం., సి.బి.ఎన్.సి మిషనరీ సంస్థకు చెందిన భవనాలు, స్థలాలు ఆక్రమించుకోవడం చాలా ఆశ్చర్యం కలిగించింది. సామాజిక సేవ కోసం ఏర్పాటు చేయబడిన మిషనరీ సంస్థలకు చెందిన ఆస్తులను వైసీపీ నాయకులు ఆక్రమించడం దుర్మార్గపు చర్య. ఆక్రమణలకు గురైన తమ భూముల కోసం న్యాయస్థానాల్లో పోరాడుతున్న బాధితుల పైనే బైండోవర్ కేసులు బనాయించడం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం. భూముల ఆక్రమణ కోసమే ఎయిడెడ్ పాఠశాలలు, మిషనరీ పాఠశాలల మూసివేత కార్యాచరణ చేపట్టరా అనే సందేహం కలుగుతోంది. వైసీపీ తప్పుడు నిర్ణయాల కారణంగా అనేక మంది చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంభందిత భూ ఆక్రమణలపై విచారణ చేపట్టి అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించి బాధితులకు న్యాయం చేస్తాం అని శ్రీ కె. నాగబాబు వివరించారు.

## గెద్దాడ గ్రామంలో జనసేన, టి.డి.పి, బిజెపిల ఎన్నికల ప్రచారం





శతఘ్ని న్యూస్: మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ మరియు అమలాపురం పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జనసేన టీడీపి బీజేపీ మండల అధ్యక్షులు అధ్వర్యంలో సమావేశంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మరియు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ బిసి డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన నిధులు వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేయడమే కాకుండా ఎస్సీలకు ఇవ్వవలసిన 19% ఇవ్వల్సిన రిజర్వేషన్ 12% శాతానికి తగ్గించి మోసం చేస్తున్న జగన్ రెడ్డికి ఊడిగం చెయ్యొద్దు అని చెబుతూ.. ప్రజా సమస్యలు త్రాగు నీరు, డ్రైనేజ్ సమస్య, కరెంటు రోడ్లు సమస్య, తదితర సమస్యలు తెలుసుకుని. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ.. ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు, ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై తమ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపి బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మర్రిపాడు మండలంలో టి.డి.పి, జనసేన ఉమ్మడి ప్రచారం




శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: మర్రిపాడు మండలంలోని నాయుడు పల్లి, కుంటనిలపాడు అనంతపురం, అనంతపురం బీసీ కాలనీ, పడమటి నాయుడు పల్లి ఎస్సీ కాలనీ, పడమటి నాయుడు పల్లి, చుంచులూరు ఎస్సీ కాలనీ చుంచులూరు, గ్రామల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యలు, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డితో పాటు పాల్గొన్న మర్రిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటి జిల్లా సంయుక్త కార్యదర్శి వనం పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ఈరుపోతు ఉదయ్. పెనుమాది నరసింహ రాయల్, ప్రశాంత్ రెడ్డి శైలేంద్ర, బార్గవ్ శివ కృష్ణ కుమార్, మండల జనసైనికులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 01 మే 2024




## జనసేన పార్టీలో చేరిన వైసీపీ కార్యకర్తలు



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: దర్భరేవు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కొరిపల్లి వాసు, మల్లాది శ్రీనివాసు, మల్లాది చెంచయ్య, కొప్పాడి నరసింహస్వామి, కొట్ల వనమరాజు, మల్లాది నాని, కొల్లు సాయి, మల్లాది హేమ సాయి, కొప్పాడి సత్యనారాయణ, తిరుమాని ఏడుకొండలు, మల్లాది శ్రీను, మల్లాది దుర్గాప్రసాద్, మల్లాది వెంకటేశ్వరరావు, మల్లాది దుర్గారావు, మల్లాది పుల్లయ్య, కొల్లు వలవరాజు, కడలి దిలీప్ కుమార్ మరియు దాదాపుగా 50 మంది కొల్లు జయరాజు ఆధ్వర్యంలో, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ధర్భరేవు మరియు రాజులంకలో మనకోసం మన నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం: ధర్భరేవు మరియు రాజులంకలో మంగళవారం మనకోసం మన నాయకుడు కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ శాసనసభ్యులు బందారు మాధవ నాయుడు.ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్,వలవల నాని,బందెల రవీంద్ర, ఓడుగు ఏసు,మైల శివ,మైల వసంత్ రావు,కొల్లు జయరాజు,భూపతి వేణు,మల్లడి శ్రీనివాస్, రంగిశెట్టి గంగాధర్,గుత్తుల ఏసు,ఉంగరాల గంగాధర్, తిరు మాని ధర్మరాజు,కొప్పాడా సత్యనారాయణ మల్లడి ధర్మరాజు,సొందూరు మూణేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



## నరసాపురం పట్టణంలో మనకోసం మన నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణంలో 2వ వార్డు మరియు 4వ వార్డులో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి బిజెపి పార్టీ బలపరిచిన నర్సాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి కోవ్వలి యతిరాజ రామ్మెహనాయుడు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, తిరుమాని శాసిదేవి,కోప్పాడి కనకరాజు, అంబటి అరుణ, బొమ్మిడి కృష్ణకుమారి, తోట అరుణ, బెల్లాంకొండ నాయుడు, పొన్నాల నాగబాబు, బర్రె మురళి, సంఘాని వెంకటేశ్వరరావు, తమ్మ వీర వెంకట లీలప్రసాద్, తిరుమణి శ్రీనివాస్, బస్వాని శివశంకర్, కొప్పాడి సత్యనారయణ, కోలా కృష్ణ రాజు, సముద్రాల సత్యవాణి, పోలిశెట్టి నలిని, పెమ్మడి కిరణ్, తిరుమాని ఏడుకొండలు మరియు నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేన సింబల్‌ను ఇతరులకు ఎలా కేటాయిస్తారు?



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: కూటమి ఓట్లు చీల్చాలనే దురుద్దేశంతో జనసేనకు చెందిన గాజుగ్లాసుకు ఇతర అభ్యర్థులకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో–కన్వీనర్, ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెంటేల బాలాజీ ఆరోపించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జనసేన పోటీలో లేని పలు శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం 'గాజు గ్లాసు' గుర్తు కేటాయించిందని తెలిపారు. టీడీపీ, బీజేపీతో పొత్తుల్లో భాగంగా జనసేన 21 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తోందని విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించించటం దారుణమని. ఎన్డీయే కూటమి ఓటర్లలో గందరగోళం సృష్టించి, ఓట్లు చీల్చేందుకు ఈ కుట్రకు తెరలేపారని ఆరోపించారు. ఓటర్లలో గందగోళానికి గత ఏడాది చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గాజు గ్లాసు కామన్ సింబల్‌గా అందుబాటులో ఉందని. కానీ... దానిని ఎవరూ కోరలేదు. ఈసీ కూడా ఎవరికీ ఇవ్వలేదన్నారు. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో కొందరు ఏరికోరి గాజు గ్లాసునే కోరుకోవడం, వారికి ఈసీ అదే గుర్తు కేటాయించడం దారుణమన్నారు. గత ఎన్నికల్లో జనసేన గాజు గ్లాసు గుర్తుతోనే పోటీ చేసింది. ఈసారీ కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్.. గాజు గ్లాసునే తమ గుర్తుగా బలంగా ప్రచారం చేస్తున్నారని. అలాంటిది.. జనసేన అభ్యర్థులు లేని చోట ఇతరులకు ఆ గుర్తు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. జనసేన రెబల్స్ కోరిమరీ ఈ గుర్తును పొందటం గమనార్హమన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని, జనసేనకు కేటాయించిన గాజు గ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయించొద్దంటూ కోరారు.

## నిమ్మక జయకృష్ణకి మద్దతు తెలిపిన దాసరి రాము



శతఘ్ని న్యూస్: కాపు, తెలగ, బలిజ దక్షిణ భారత జె ఏ సీ కన్వీనర్ దాసరి రాము మంగళవారం పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం సందర్శించి జనసేన పార్టీ అభ్యర్థి నిమ్మక జయకృష్ణకి తమ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకురాలు శ్రీమతి పాలవలస యశస్వి పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

## దగ్గుపాటి, అంబికాలను అత్యధిక మెజార్టీతో గెలిపించండి!



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం జనసేన – టిడిపి– బిజెపి కూటమి ఉమ్మడి అనంతపురం అర్బన్ నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారిని మరియు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని.. ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో కలిసి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 01 మే 2024




## వైసీపీ అరాచకాలపై మీడియా సమావేశం



శతఘ్ని న్యూస్: తిరుపతి: వైసీపీ చేస్తున్న అరాచకాలపైన మీడియా సమావేశంలో జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆరాణి శ్రీనివాసులు, జనసేన జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బీజేపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి జనసేన టీడీపీ బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమన కరుణాకర్ రెడ్డి మాపైన చేస్తున్న ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. దౌర్జన్యం, దొంగ ఓట్లతో కరుణాకర్ రెడ్డి కొడుకును గెలిపించాలని చూస్తున్నాడు. 2019 ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యేగా గెలిచింది టిడిపి అభ్యర్థి సుగుణమ్మ. అధికారులను బెదిరించి తానే ఎమ్మెల్యేగా భూమన ప్రకటించుకున్నాడు ప్రజాస్వామ్యబద్ధంగా భూమన ఏ ఎన్నికల్లోను గెలవలేదు, టిటిడి ఛైర్మన్ గా ఉన్న భూమన వేంకటేశ్వరస్వామికి, తిరుపతి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. అధికారం అడ్డం పెట్టుకుని ఇంకెన్నాళ్ళు విర్రవీగుతావు భూమన మెగాస్టార్ చిరంజీవి గారి మీద దాడులు చేయించారు. ప్రజలు ఆ ఎన్నికల్లో భూమనకు బుద్ధి చెప్తారు. చిత్తూరు నుంచి ఒక్క రౌడీని కూడా నేను తీసుకురాలేదు, రాజంపేట నుంచి ఆలూరు శ్రీనివాసులును తీసుకొచ్చి స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టారు. నేను నాన్ లోకల్ అని వైసిపి నేతలు దుష్ప్రచారం చేసినా తిరుపతి ప్రజలు నమ్మరు భూమన కుటుంబం కడప నుంచి తిరుపతికి వచ్చింది. భూమన కరుణాకర్ రెడ్డి కళ్ళబొల్లిమాటలు తిరుపతి ప్రజలు నమ్మరు. వైఎస్.రాజారెడ్డి పేరు చెప్పుకుని భూమన తిరుపతిలో అక్రమాలు, అరాచకాలకు పాల్పడ్డారు. తిరుపతిలో రాజారెడ్డి నాటిన కలుపు మొక్క కరుణాకర్ రెడ్డి గతంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణనను కిడ్నాప్ చేయించిన వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి పదవులన్నీ భూమన కుటుంబంలోనే ఉన్నాయి భూమన కరుణాకర్ రెడ్డికి ఆ పేరు తల్లిదండ్రులు ఎలా పెట్టారో అర్థం కావడం లేదు రోడ్ల విస్తరణల పేరుతో వేలకోట్ల రూపాయలు తినేశారు. టిటిడిలో కాంట్రాక్టు పనులకు కమిషన్లు తీసుకున్నారు శ్రీనివాససేతు ఫ్లై ఓవర్ లో కమిషన్ ను తీసుకున్నారు భూమన. కమిషన్ ఇవ్వలేదని ఆరునెలలు పనులను నిలిపేశారు, వీధివీధికి గంజాయి వ్యాపారం చేసిన వ్యక్తి వైసిపి అభ్యర్థి అభినయ రెడ్డి ఈ స్థాయిలో అరాచకాలు గతంలో ఏ ఎమ్మెల్యే తిరుపతిలో ఎవరూ చేయలేదు. గత వారంరోజులుగా జనసేన ప్రచారాన్ని సక్రమంగా జరగనివ్వలేదు మా ప్రచారాన్ని ఎందుకు అడ్డుకుంటున్నావు భూమన కరుణాకర్ రెడ్డి ప్రచారానికి అనుమతి ఉందని స్వయంగా పోలీసులే చెప్పినా వైసిపి నేతలు లెక్క చేయలేదు చరిత్రహీనుడుగా భూమన కరుణాకర్ రెడ్డి మిగిలిపోతాడు తిరుపతి ఎన్నికల్లో అభినయరెడ్డికి డిపాజిట్లు కూడా రావు అధికారులు కూడా నిష్పక్షపాతంగా ఎన్నికల్లో పనిచేయండి. వైసిపి నేతలకు తొత్తులుగా వ్యవహరించకండి. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ బీజేపీ ముఖ్య నాయకులు జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని టీడీపీ నాయకులు అన్నా రామచంద్ర యాదవ్, ఊక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, బిజీ కృష్ణ యాదవ్, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూకల రమేష్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం

శతఘ్ని న్యూస్: రాజంపేట: జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు సూచనల మేరకు ఉమ్మడి కడపజిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలానికి చెందిన ప్రముఖ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ నూకల రమేష్ గారి ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా కలిసి ఉమ్మడి నిర్ణయంగా కోడూరు ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి గారు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు గారి ఆధ్వర్యంలో విజయానికి అందరం కలిసి మూకుమ్మడిగా కష్టపడతామని ఈ సమావేశంలో తీర్మానించారు. భవిష్యత్తులో ఏ కార్యక్రమం అయినా మేమంతా కలిసి మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కా మదుసూదన రెడ్డి, కాటబత్తిన నరసమ్మ (మాజీ ఎం.పి.పి.పుల్లంపేట, మాజీ సర్పంచ్), కోనేరెడ్డి జయరామకృష్ణ రెడ్డి (అనంతంపల్లె సర్పంచ్), రాంపిచర్ల మురళి(మాజీ సర్పంచ్ రెడ్డిపల్లె), నూకల వెంకటేష్ (మాజీ సర్పంచ్, కొత్తపేట), కాట బత్తిన సుబ్బారాయుడు (మాజీ ఎం.పి.టి.సి.కొత్తపేట), గెండికోట రామకృష్ణ (మాజీ సర్పంచ్ పుత్తనవారిపల్లె, మండల బిజెపి ప్రెసిడెంట్ ), సిద్దవటం సుబ్బారాయుడు (మాజీ సర్పంచ్, వత్తలూరు) టిడిపి సీనియర్ నాయకులు సయ్యద్ నజీర్, పసుపులేటి సుబ్బరాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బొమ్ము సుబ్బరాయుడు, టిడిపినాయకులు కాటబత్తిన ప్రసాద్ జనసేన నాయకులు వర్దన్నగారి ప్రసాద్, సంధా లక్ష్మీ నరసయ్య, పసుపులేటి రవి, బుశెట్టి సుందరరామయ్య, గాజుల సుబ్రమణ్యం, టిడిపి సీనియర్ నాయకులు వల్లపురెడ్డి చెన్నకేశవ రెడ్డి ఇంకా స్థానిక నేతలు మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కేతవీరునిపాడు గ్రామంలో తంబళ్ళపల్లి పర్యటన



శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: నందిగామ మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పర్యటించి గ్రామంలోని జనసేన నాయకులను జనసైనికులను వీరమహిళలను మరియు టిడిపి నాయకులను కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి కోసం జనసేన బిజెపి టిడిపి కూటమిగా ఏర్పడి ఈ వైసీపీ నిరంకుశ పాలనపై యుద్ధం చేస్తున్నారు. ఇటువంటి సమయంలో ప్రజలంతా కూడా ఐక్యమత్యంగా వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తోడ్పాటు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నందిగామ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య ని మరియు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని) వీరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని, అందుకు జనసేన ఓట్లు కీలకమని తెలియచేశారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం శిరోధార్యంగా భావించి ప్రతి ఒక్క జన సైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు వారి యొక్క ఓటును 100% ఎన్డీఏ కూటమికి ట్రాన్స్ఫర్ అయ్యేలా కృషి చేయాలని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్థాపించడంలో మన వంతు సమిష్టిగా కలిసి పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మరియు టిడిపి నాయకులు జన సైనికులు, వీరమహిళలు, టిడిపి కార్యకర్తలు కలిసి పాల్గొన్నారు.

## వైకాపా నుంచి జనసేన పార్టీలోకి చేరికలు




శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: వైకాపా పార్టీ నుంచి అనంతపురం అర్బన్ నియోజక వర్గానికి చెందిన 5,12,48 డివిజన్ లకి చెందిన దాదాపు 20కుటుంబాలు మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తి, పోరాట పటిమకు ఆకర్షితులై జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వీరికి ఆమె పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైకాపా పాలనవల్ల ప్రజలు విసిగి పోయి ఉన్నారని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశా నిస్పృహలతో ఉన్నారని భవిష్యత్తు జనసేన పార్టీదే అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ప్రజలకు సుపరిపాలన అందిస్తామని అన్నారు. పార్టీలోకి చేరిన వారు వరలక్ష్మి ప్రముఖ వ్యాపార వేత్త హరికృష్ణ, సంజయ్, లలితమ్మ, సురేష్, బిబియా, మాబ్జా, ఫర్జానా, రుక్సానా, సురేఖ, హేమలత, శివయ్య, అనిత, కృష్ణ, అక్షయ, వెంకటేష్, వలి రహంతుల్లా, మహబూబ్ భాషా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, నాయకులు ప్రసాద్, వీరమహిళలు శైలజ, యమున, గాయత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 01 మే 2024







## ఇంటింటికీ జనసేన – టి.డి.పి- బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం

శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.... ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన వారి కుమార్తె బత్తుల వందనాంబిక. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనసైనికుడు కుటుంబానికి శ్రీమతి వినుత కోటా ఆర్థిక సహాయం



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలో పేద కుటుంబానికి చెందిన జనసైనికుడు బాలాజీ అవ్వ ఇటీవల మరణించారు. మంగళవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా నాయకులు, వీరమహిళలతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 8,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జనసైనికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని వినుత బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, నాయకులు లక్ష్మి, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, కావలి శివకుమార్, రాజ్య లక్ష్మి, పేట చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ టౌన్ లో గుడివాక శేషు బాబు విస్తృత ప్రచారం



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ టౌన్ లో విస్తృతంగా ప్రచారం చేస్తూ గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ గారిని మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషు బాబు కోరారు.

## శిర్పి గ్రామంలో జనసేన పార్టీలో చేరిన పలు కుటుంబాలు

శతఘ్ని న్యూస్: ఉరవకొండ: బెలుగుప్ప మండలం, శీర్పి గ్రామంలో బెలుగుప్ప మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కాసంశెట్టి సుదీర్ ఆధ్వర్యంలో 10 కుటుంబాల వరకు జనసేన పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కాశంశెట్టి సుధీర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి విధివిధానాలు ఆలోచనలు ప్రజలకు మంచి చేయాలని, ఆశ రాష్ట్రానికి ఆయన చేసే అభివృద్ధి ఇవన్నీ నచ్చి జనసేన పార్టీలోకి శీర్పి గ్రామం ఎస్సీ కాలనీ నుండి పలు కుటుంబాలు జనసేన తీర్థం పుర్చుకున్నాయి అని వారు తెలిజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కాసంశెట్టి సుధీర్, జనసేన పార్టీ నాయకులు నాని, రామాంజి, శేఖర్, వజ్రకరూర్ మండల ప్రధాన కార్యదర్శి సూర్య నాయక్, శ్రీరాములు, ఎర్రి స్వామి, వన్నూరు స్వామి, మల్లికార్జున, హనుమంతు, రామాంజిని, ఈశ్వర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వారాహి విజయ యాత్రను విజయవంతం చేయండి!

శతఘ్ని న్యూస్: పాలకొండ: వారాహి విజయ యాత్రను విజయవంతం చేయండి అని జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ కోరారు. జానీ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో మే 2 తేదీన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రాజుపేట జంక్షన్ దగ్గర నుంచి వారాహి భయలుదేరుతూ కాంప్లెక్స్ పాయింట్ వడుమ జంక్షన్ దగ్గర వరుకు పర్యటించనున్నారు. కనుక ఉత్తరాంధ్రకి సంబందించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం కి సంబందించిన నాలుగు మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో ఉన్నటువంటీ జనసేన నాయుకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, బీజేపీ నాయుకులు, కార్యకర్తలు మరియు చుట్టూ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి అభిమానులు ప్రజలు అందరికి ముఖ్య విషయం మన పాలకొండకి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీ బీజేపీ కూటమి బలపరిచిన జనసేన యం యల్ ఏ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపు కోసం మన పాలకొండకి రావడం జరుగుతుంది. కనుక ప్రజలు అభిమానులు అందరూ రావాలి అని, జయకృష్ణ గెలుపు భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి అని కోరుకుంటున్నాను అని, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబ్బది ఫకీర్ నాయుడు, పాలకొండ నియోజకవర్గం నాయుకులు మత్స పుండరీకం, రౌతు గోవిందా నాయుడు, మాచర్లచందు, మరియు జనసైనికులు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 01 మే 2024




## గిరిజన ప్రజలను నిండా ముంచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



శతఘ్ని న్యూస్: పాడేరు: సోమవారం జరిగిన బారి రోడ్డు షో కొయ్యూరు మండలం కాకర పాడు నుంచి కొయ్యూరు మండల ప్రధాన కూడలి వరకు ఎన్డీఏ కూటమి కార్యకర్తల నినాదాలతో దద్దరిల్లింది. ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీమతి గిడ్డి ఈశ్వరి, జనసేన పార్టీ ఇంచార్జ్ డా. గంగులయ్య, ఎం.వి.వి.స్ ప్రసాద్ మాజీ జిసిసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీమతి కొత్తపల్లి గీత మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని మరో పాతికేళ్ళు వైసీపీ ప్రభుత్వం వెనక్కి నెట్టివేసిందన్నారు అనేక జీవోలు, హక్కులు కాలరాస్తు ఈ రోజు గిరిజనులకు తీవ్ర నష్టం చేసిందన్నారు. ఎంతో సహజ సంపదలు వున్న గిరిజన ప్రాంతాన్ని కేవలం తమ స్వార్థ రాజకీయాలకు వాడుకునే ముడి సరుకుగా చూడటం బాధకలిగిస్తుందని ఇది సగటు గిరిజనుడు ఆవేదన అన్నారు. ఈ అవేదన పలితం ఏమిటో మరో పది రోజుల్లో ప్రజలు చూపిస్తారని అందుకు సర్వం సిద్దం అయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం సిద్దంకి గిరిజనులు సంసిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే కేంద్రంలో మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ రక్షణలో ఇవాళ దేశాన్ని అంతర్జాతీయ విపణిలో అగ్రగామిగా నిలిపారు అరకు కాఫీ నీ అంతర్జాతీయ శ్రేణిలో ఒక గొప్ప బ్రాండ్ గా మలిచి ఈ ప్రాంత కాఫీ రైతులకు ఎంతో మేలు చేశారన్నారు రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్థాపిస్తే సహజ సౌందర్యాలకు నెలవైన ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా కేంద్రం ప్రభుత్వం కృషి చేసేలా మేము చొరవ తీసుకుంటామన్నారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతకు కల్పతరువైన జీవోనెం3, వంటి వాటిని పునరుద్ధరించి యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నరు మన దగ్గర సంపదలు వుంది సరైన యువ శక్తి వుంది కానీ వైసీపీ ప్రభుత్వం యువతను చెడు వ్యసనాలకు బానిస చేసి వారి శక్తిని నిర్వీర్యం చేసి కేవలం వారిని ఓటు వేసే యంత్రాలుగా మలిచిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపక పోతే భవిష్యత్ తరాలకు భవిష్యత్ లేదన్నారు రాష్ట్రం క్షేమం కోసం త్రిమూర్తులుగా కలిసిన మన ప్రధాని నరేంద్ర మోదీ, తెదేపా అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన తో మనమంతా ఏకిభవించి వారి నిర్ణయానికి కట్టుబడి ఎన్డీయే వుమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారిని వుమ్మడి ఎంపి అభ్యర్థిగా వున్న మమ్మల్ని గెలిపించుకునే బాధ్యత మీదేనన్నారు. మమ్మల్ని గెలిపించుకోవడమంటే మి పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దుకోడమేనని హితవు పలికారు. అనంతరం చింతపల్లిలో జరిగే సభకు హాజరయ్యారు. సభలో వుమ్మడి కూటమి కార్యకర్తలు కొయ్యూరు నుంచి బారి ర్యాలీగా చింతపల్లికి చేరుకున్నారు.

## పనబాక లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలసిన దారం అనిత



శతఘ్ని న్యూస్: మదనపల్లి: టిడిపి పార్టీ తరపున మంగళవారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి షాజహాన్ భాషా గారికి స్టార్ క్యాంపైనర్ గా విచ్చేసిన మాజీ మంత్రి శ్రీమతి పనబాక లక్ష్మిని మర్యాదపూర్వకంగా షాజహాన్ బాషా స్వగృహంలో కలిసి సాలువతో సత్కరించిన జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, మదనపల్లి జనసేన నాయకులు అశ్వత్ కుప్పల శంకర మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదుపరి ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది.

## లక్కిరెడ్డి పల్లె పంచాయతీతో ఆరవ శ్రీధర్ ముమ్మర ప్రచారం

శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరులో మంగళవారం జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ తో కలసి పుల్లంపేట మండలం, లక్కిరెడ్డి పల్లె పంచాయతీతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మదనపల్లె జనసేన ఇంచార్జి గాంగారపు రామాదాసు చౌదరి మరియు ధర్మవరం ఇంచార్జి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జంగాల శివరాం, ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనసేన పార్టీ మారుయు తాళ్ల గీరి తదితరులు పాల్గొన్నారు.







